రాగం : తాళం : గానం :
రచన : డా|| తిరుమల శ్రీనివాసాచార్య సంగీతం : కె. రామాచారి

# 64. పిల్లన

ప || పిల్లన గ్రోవిని మెల్లన ఊది ఉల్లముదోచిన మోహన కృష్ణుడు
ఈ బృందావని ఎందు దాగెనో ఓ మందారమా! మారుపలుకవే || పిల్లన ||

చ ||1 వెన్నెలవేళల పొన్నల నీడల ఎన్నో తీయని బాసలు సేయగా
నా అందాలను విందులు చేసితి నా అనురాగము కానుక నొసగితి || పిల్లన ||

చ ||2 దవ్వులనున్న పువ్వుల పొదలను చల్లగ చూసి మెల్లగ వచ్చిన
ఓ మారుతమా! నా మాధవుడు ఏడదాగెనో జాడ తెలుపవే || పిల్లన ||

చ ||3 నును తెన్నలపై నను బిగి కౌగిలి కరిగించిన నా కాంతుని-అలలను
కన్నుల గాంచిన ఓ యమునా! కాంతుని చూపవో నీవైనా || పిల్లన ||